ఆరుగురి హత్య కేసులో..

రెండు మృతదేహాలు లభ్యం

- అడవిలో పూడ్చిన ప్రసాద్ మృతదేహం
- గోదావరి ఒడ్డున ప్రసాద్ భార్య శవం..

నవీపేట్/మాక్లూర్, డిసెంబర్ 21: ఆస్తి కోసం ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని దారుణంగా అంతమొందించిన కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచి గురువారం రెండు మృతదేహాలను కనుగొన్నారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్‌కు చెందిన కూన ప్రసాద్ కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ కిరాతంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆస్తి కోసం ప్రసాద్‌తోపాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లను.. ప్రశాంత్ మరో ముగ్గురితో కలిసి హతమార్చాడు. ఒక్కొక్కరిని ఒక్కో ప్రాంతానికి తీసుకెళ్లి పాట్టనపెట్టుకున్నాడు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. సాంకేతిక అంశాలతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా.. ఈ వరుస హత్యల విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో పిల్లలు, చెల్లెళ్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. ప్రసాద్, ఆయన భార్య సాన్విక మృతదేహాలు దొరకలేదు. చివరకు పోలీసుల విచారణలో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు మాక్లూర్ మండలం మదన్‌పల్లి అటవీ శివారులో ప్రసాద్‌ను పూడ్చిపెట్టినట్టు తెలిపారు. పోలీసులు అక్కడికెళ్లి తవ్వకాలు జరిపి మృతదేహాన్ని వెలికితీశారు. కుళ్లిపోవడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. అలాగే.. నవీపేట మండలం యంచ రైల్వే బ్రిడ్జి సమీపంలో గోదావరి నది ఒడ్డుకు కొట్టుకొచ్చిన సాన్విక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పూర్తిగా కుళ్లిపోవడంతో ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం చేశారు.

బైక్‌ట్యాక్సీతో ఆటో, క్యాబ్స్‌కు తీవ్రనష్టం

టీజీపీడబ్ల్యూయూ అధ్యక్షుడు సలావుద్దీన్

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఓలా ఊబర్, ర్యాపిడో సంస్థలు నిర్వహిస్తున్న బైక్‌ట్యాక్సీతో ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నదని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ సంస్థలు బైక్‌ట్యాక్సీలు నిర్వహిస్తున్నాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోటర్ బైక్ యజమానులు తమ వాహనాలను ట్యాక్సీలుగా నడపడాన్ని అనేక రాష్ట్రాలు అనుమతించడం లేదని చెప్పారు. తెలంగాణలో బైక్ ట్యాక్సీల కారణంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, బైక్‌ట్యాక్సీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసిన సీఐ

ముగ్గురితో కలిసి చితకబాదిన వైనం • పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు

పని చేసిన చిక్కడపల్లి ఠాణాలోనే కేసు నమోదు

హైదరాబాద్ సిటీబ్యూరో/చిక్కడ్‌పల్లి, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఆర్థిక లావాదేవీల విషయంలో ముగ్గురితో కలిసి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసి సీఐ స్థాయి అధికారి చితకబాదాడు. ఈ ఘటనపై అతను గతంలో పని చేసిన ఠాణాలోనే కేసు నమోదైంది. చిక్కడపల్లి పోలీసులు, బాధితుడి వివరాల ప్రకారం.. గతంలో చిక్కడపల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రసాద్ కొన్నాండ్లు పని చేశారు. అప్పట్లో స్థానికుడు రాజుతో స్నేహం చేసి ఆర్థిక లావాదేవీలు నిర్వహించారు. కొంత డబ్బును రాజుతో కలిసి రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టాడు. తన మాట వినకపోవడంతో తన డబ్బులు తిరిగి ఇవ్వాలని హెచ్చరించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య వివాదం ముదిరి.. మంగళవారం మరో ముగ్గురితో కలిసి రాజును ప్రసాద్ కిడ్నాప్ చేశాడు. ఈసీఐఎల్ వద్దకు తీసుకెళ్లి డబ్బులు ఇవ్వాలని బెదిరించి చితకబాదాడని బాధితుడు ఆరోపించాడు. ఈ విషయమై బుధవారం చిక్కడపల్లి పోలీసులకు రాజు ఫిర్యాదు చేయగా.. ప్రాథమిక దర్యాప్తు అనంతరం గురువారం సీఐపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ ప్రసాద్ వీఆర్‌లో ఉన్నాడు. ఈ ఘటనలో ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఉన్న వాళ్లు సాధారణ వ్యక్తులని వెల్లడించారు. అందులో ఒకరు ఓ హోంగార్డు.

క్యాట్‌లో తెలంగాణ సత్తా

ఇద్దరు విద్యార్థులకు వంద పర్సంటైల్

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)– 2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తా చాటారు. ఇద్దరు విద్యార్థులు 100 పర్సంటైల్‌తో అదరగొట్టారు. దేశంలో ప్రతిష్ఠాత్మక ఐఐఎంలు, బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏ, మేనేజ్‌మెంట్ ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు నిర్వహించే క్యాట్‌ను ఈ ఏడాది ఐఐఎం లక్నోలో నిర్వహించారు. విద్యార్థుల వారీగా ఫలితాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 2.88 లక్షల మంది విద్యార్థులు క్యాట్ పరీక్ష రాశారు. వీరిలో 14 మంది 100 పర్సంటైల్ సాధించారు.

ఎంబీఏ వైపు ఇంజినీరింగ్ విద్యార్థుల చూపు

క్యాట్‌లో 72 మంది టాపర్లుగా నిలిచారు. 14 మంది 100, 29 మంది 99.99, మరో 29 మంది 99.98 పర్సంటైల్ సాధించారు. 100 పర్సంటైల్‌ను సాధించిన వారిలో అంతా ఇంజినీరింగ్ చదివిన అబ్బాయిలే ఉన్నారు.

టీచర్లకు టెట్ నిర్వహించండి

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఇన్ సర్వీస్ టీచర్లకు వీలైనంత త్వరగా టెట్ నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ కోరింది. టీచర్ల పదోన్నతులకు టెట్ అర్హత తప్పనిసరి అని ఎన్సీటీఈ స్పష్టంచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కలిసిన యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య, ప్రధానకార్యదర్శి చావ రవి వినతి పత్రం అందజేశారు. మల్టీజోన్–2తో జీహెచ్‌ఎం పదోన్నతులు కల్పించాలని, మల్టీ జోన్ –1లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లను రిలీవ్‌చేయాలని కోరారు.

కొత్తగా మరో ఆరు కరోనా కేసులు

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మరో ఆరు కొవిడ్ కేసులు వెలుగుచూశాయి. బుధవారం కూడా ఆరు కేసులు నమోదైన విషయం తెలిసిందే. గురువారం రాష్ట్రవ్యాప్తంగా 925 కరోనా టెస్టులు నిర్వహించగా.. హైదరాబాద్‌లో నాలుగు, మెదక్, సంగారెడ్డిలో ఒక్కొక్కటి నమోదయ్యా యి. ఒకరు కోలుకొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. వీరంతా ఇండ్లల్లోనే ఐసోలేషన్‌లో ఉండి చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు.

వరంగల్ ఎంజీఎంలో కరోనా కలకలం!

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 21: వరంగల్ ఎంజీఎం దవాఖానలో కరోనా కేసు నమోదైనట్టు పుకారు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూపాలపల్లి జిల్లాకు చెందిన వృద్ధురాలు కరోనా లక్షణాలతో ఎంజీఎం కొవిడ్ వార్డులో చేరిందని వాట్సాప్‌లో తప్పుడు కథనం చక్కర్లు కొట్టింది. అయితే అధికారులు ఈ విషయాన్ని ఖండించారు. ఇప్పటివరకు కరోనా జేఎన్–1 లక్షణాలు ఉన్న రోగులు రాలేదని స్పష్టం చేశారు. అనుమానితురాలిగా గుర్తించిన మహిళకు ప్రత్యేక వార్డులో వైద్య చికిత్స అందిస్తున్నామని, శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న ఆరుగురి నుంచి నమూనాలు సేకరించి కాకతీయ వైద్య కళాశాలలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించామని, రిపోర్టు ఆధారంగా చికిత్స చేస్తామని తెలిపారు.

డిగ్రీ విద్యార్థిని అనుమానాస్పద మృతి

కరీంనగర్ మండలం నగునూర్ సంక్షేమ వసతి గృహంలో ఘటన

సృజన (ఫైల్)

రాంనగర్, డిసెంబర్ 21: కరీంనగర్ మండలం నగునూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందింది. మానకొండూరు మండలం గంగిపల్లికి చెందిన సృజన(18) నగునూరు సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహంలో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఆమె తండ్రి లక్ష్మీనారాయణ నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం 7గంటల ప్రాంతంలో హాస్టల్ ఉద్యోగిని స్వప్న ఫోన్ చేసి 'మీ అమ్మాయికి ఆరోగ్యం బాగాలేదు' అని చెప్పిందని, కొద్దిసేపటికి పోలీసులు ఫోన్ చేసి 'మీ కూతురు హాస్టల్‌లో ఉరేసుకొని చనిపోయింది' అని సమాచారం ఇచ్చారని లక్ష్మీనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సమాచారం రాగానే కళాశాలకు వెళ్లగా రూమ్ నంబర్ 102లో ఫ్యాన్‌కు చున్నీ కట్టి ఉన్నదని, అప్పటికే మృతదేహాన్ని కిందికి దింపారని తెలిపాడు. తమ కుటుంబం లో ఆత్మహత్య చేసుకునేంత సమస్యలు లేవని చెప్పాడు. హాస్టల్ టీచర్ మానిక, స్వప్న, ప్రిన్సిపాల్‌తోపాటు సృజన స్నేహితురాలైన జ్యోతి, సత్య సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వారిపై అనుమానం ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

రాష్ట్రాన్ని వణికిస్తున్న చలి

- రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- సిర్పూర్‌లో 6.6, జైనథ్‌లో 7.5 డిగ్రీలు నమోదు

మంచిర్యాల, డిసెంబర్ 21 (నమస్తేతెలంగాణ ప్రతినిధి)/హైదరాబాద్ సిటీబ్యూరో : ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలతో జనం చలితో వణికిపోతున్నారు. చలి ప్రభావం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై తీవ్రంగా ఉంది. గురువారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో కనిష్ఠంగా 6.6, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 7.5, నిర్మల్ జిల్లా పెంబిలో 8.7 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా గ్రేటర్ హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 13.6 డిగ్రీలు నమోదైంది.

సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

- ఈ నెల 27న నిర్వహించాలని ఆదేశాలు జారీ

హైదరాబాద్, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ): సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ఈ నెల 27న గుర్తింపు సంఘం ఎన్నికలను యథాతథంగా నిర్వహించాలని గురువారం హైకోర్టు తీర్పునిచ్చింది. సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి వేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆర్ఎల్సీని, యాజమాన్యాన్ని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

కాటేదాన్‌లో భారీ అగ్నిప్రమాదం

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 21: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని కాటేదాన్ పారిశ్రామికవాడలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. కాటేదాన్‌లోని రాయల్ మార్కెటింగ్ హగ్గీస్ పరిశ్రమలో పెద్ద ఎత్తున స్టాక్ భద్రపర్చారు. గురువారం రాత్రి పరిశ్రమను మూసి వేసి నిర్వాహకులు, సిబ్బంది వెళ్లిపోయారు. రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో లోపల మంటలు చెలరేగి, ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం భారీగా జరిగినట్టు తెలుస్తున్నది.

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.30,6.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 1.20,8.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.15,5.15,8.15,11.15
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 1.20,4.20,7.35PM
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి- పంజాగుట్ట 12.50,7.25,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.20,4.35,7.50,11.05
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.25,4.40,7.55,11.10
PVR గలేరియా -పంజాగుట్ట 1.20,4.35,7.50,11.05
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 1.20,4.35,7.50,11.05
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 1.20,4.35,7.50,11.05
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.05,4.20,7.35
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 12.05,7.25,10.40
PVR ATRIUM - గచ్చిబౌలి 12.50,7.25,10.40PM
PVR ఏపీ2 పీవీఆర్ - మల్లాపూర్ 1.05,4.20,7.35PM
మంజీర మాల్ - కూకట్‌పల్లి 9.50,1.00,4.2010.45
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.05,4.20,11.00
జి.వి.కె.ఎల్ - ఉప్పల్ 10.00,1.00,4.20,7.40,11.00
మంత్రామాల్ - అత్తాపూర్ 10.001.05,4.15,7.25,10.35
సుధ 70 ఎ/సి - శాలిబండ 10.00,1.00,7.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.45,4.10,7.15,10.30
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.5012.15,3.30,6.45,10.00
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ 1.00,7.25,10.45
సత్వవెస్టిస్ మాల్ - కూకట్‌పల్లి 1.00,4.15,7.30,10.45PM

అశోక మాల్ - వైజంక్షన్ 1.15,4.30,7.45,11.00
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,7.00PM
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 1.05,4.20,7.35PM
మీరజ్ సినిమాస్ చందానగర్ 1.05,4.20,7.35PM
మోలాలి 9.45,10.45,1.45 4.45,7.45,8.30,10.45
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.00,4.00,10.50PM
రాధిక ఎ/సి - కాప్రా 7.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.05,7.50PM
లక్ష్మీకళ సినీస్పేస్ - మూసాపేట్ 6.40PM
పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 4.00,10.45PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.10,7.15
జీపీఆర్ -కూకట్‌పల్లి 6.4510.30
పీవీఆర్‌ప్లానెట్ - కొంపల్లి 1.00,7.45PM
ఎఎంబి - గచ్చిబౌలి 9.35,12.40,3.45,7.30,10.35
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.00,7.25
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00PM
షెహెన్‌షా ఎ/సి - చింతల్ 6.30PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,3.15,8.30PM
జెపి - చందానగర్ 4.00,10.45PM

పీవీఆర్‌యస్2 - వరంగల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
వినోద 70 ఎ/సి - ఖమ్మం
ఏషియన్ మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
ముక్త శ్రీనివాస - కరీంనగర్
VLS శ్రీరామ - జగిత్యాల
ఎడిఎ తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
మల్టీప్లెక్స్ - గద్వాల్
ఏషియన్ తిరుమల - నల్గొండ
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
దేవి ఎ/సి - నిజామాబాద్
రీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్
పీవీఆర్ వేణు - నిజామాబాద్
పీవీఆర్ జెపి ఎ/సి - అర్మూర్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
ఏషియన్ వెంకటేశ్వర - సిద్దిపేట్
శ్రీనివాస 70 ఎ/సి - చొప్పదండి

నేడే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
శాంతి 70 - నారాయణగూడ
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
తారకరామ 70 - కాచిగూడ
శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంగీత - ఆర్.సి.పురం
ఈశ్వర్ - అత్తాపూర్
శివశక్తి ఎ/సి - కాప్రా
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
కుమార్ ఎ/సి - కాచిగూడ
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
మహాలక్ష్మి 70 - కొత్తపేట్
మహాలక్ష్మి 35 - కొత్తపేట్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
అంజలి 70 - సికింద్రాబాద్
సుష్మ 70 - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీరాములు 70 - మూసాపేట్
భుజంగ 70 - జీడిమెట్ల
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
జ్యోతి 70 - ఆర్.సి.పురం
ఏషియన్ స్వప్న - కాటేదాన్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సర్తకి 70 ఎ/సి - అల్వాల్
అలంకార్ - లంగర్‌హౌస్
ఆరాధన 70 - తార్నాక
BR హైటెక్ - మదాపూర్
సాయిరంగ - మియాపూర్
విమల్ 70 - బాలానగర్
సూపర్ 70 - బాలాపూర్
విజేత 70 - బోరబండ
VLS శ్రీదేవి - చిలకలగూడ
వైజయంతి 70 - నాచారం
సాయిపూజ 70 - సూరారం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
SV సినీస్పేర్ - పటాన్‌చెరు
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ 70 - అలియాబాద్
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
గణేష్ 70 - శంషాబాద్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం
యాదగిరి - సంతోష్‌నగర్
శెట్టిసినిమా ఎ/సి - చౌదరిగూడ
ఆల్ఫా సినిమా - సంఘీనగర్
వెంకటసాయి ఎ/సి - కీసర
యాకుత్‌మహల్ - యాకుత్‌పుర (హిందీ)

వరంగల్ జిల్లా

రాధిక ఎ/సి - వరంగల్
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ జెమిని కాంప్లెక్స్ వరంగల్
ఏషియన్ అశోక - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
సూర్య - మహబూబాబాద్
ఏషియన్ ముకుంద్ - మహబూబాబాద్
దేవి ఎ/సి - జనగాం
కృష్ణ ఎ/సి - జనగాం
స్వర్ణ కళామందిర్ - జనగాం
MRR అశ్వని - తొర్రూర్
ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్
భవాని ఎ/సి - కాజీపేట్
శాంభవి ఎ/సి - కాజీపేట్
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ - పరకాల
కాకతీయ ఎ/సి - పరకాల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ
బాలాజీ ఎ/సి - ములుగు
తిరుమల ఎ/సి - ములుగు
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
విజిక 70 ఎ/సి - చేర్యాల
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
సూర్యకళామందిర్ - నెక్కొండ
తిరుమల ఎ/సి - పాలకుర్తి
మోహన్ ఎ/సి - కేసముద్రం
సన్‌సినిమా-రాయన్ కమలాపూర్
మెహర్‌రంగ ఎ/సి - పసర
భారతీయ ఎ/సి - వర్ధన్నపేట్
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
లక్ష్మీశ్రీనివాస - మలుగుఘన్‌పూర్

ఖమ్మం జిల్లా

తిరుమల - ఖమ్మం
ఏషియన్ శ్రీనివాస - ఖమ్మం
కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
పూర్ణ - కొత్తగూడెం
విశ్వరూప - కొత్తగూడెం
సాయిబాలాజీ - సత్తుపల్లి
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లలిత 70 ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - పాల్వంచ
శ్రీవెంకటేశ్వర - పాల్వంచ
ఏషియన్ ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
ఎఎంఆర్ విజయ్‌భాస్కర్ - భద్రాచలం
ఏషియన్ సీతారాం - మణుగూరు
సత్యభాస్కర్ - మణుగూరు
శాంతి 70 ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
రఘుపిక్చర్ పాలెస్ - చర్ల
బాలాజీ ఎ/సి - దమ్మాపేట్
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
సాయిబాలాజీ - నేలకొండపల్లి
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
లక్ష్మి 70 ఎ/సి - కల్లూరు
వెంకటరమణ - తల్లాడ
రుచిత ఎ/సి - కారేపల్లి

కరీంనగర్ జిల్లా

వెంకటేశ్వర - కరీంనగర్
సుమత ఎ/సి - కరీంనగర్
ఏషియన్ శివ - కరీంనగర్
శ్రీతిరుమల ఎ/సి - కరీంనగర్
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
తిరందాజ్ ఎ/సి - కరీంనగర్
ప్రతిమా - కరీంనగర్
మ్యూక్రా2శ్రీనివాస - కరీంనగర్
స్వర్ణశోక ఎ/సి - గోదావరిఖని
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
బాలాజీ ఎ/సి - జగిత్యాల
VLS బాలాజీ - జగిత్యాల
దుర్గ కళామందిర్ - జగిత్యాల
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
మురళీ డీలక్స్ - జమ్మికుంట
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
అన్నపూర్ణ - హుజూరాబాద్
ఐకెఎం మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
వెంకటేశ్వర ఎ/సి - హుస్నాబాద్
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ
శివరామకృష్ణ - వేములవాడ
శ్రీరామ సినిమాస్ స్క్రీన్1 - సుల్తానాబాద్ (ప్రారంభ చిత్రం)
శ్రీరామ సినిమాస్ స్క్రీన్2 - సుల్తానాబాద్
శ్రీనివాస - రాజారాంపల్లి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
వెంకటేశ్వర సినీకేఫ్ - కోహెడ
సారథి కళామందిర్ - కమలాపూర్
సారథి కళామందిర్ - కమలాపూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
లలిత - నిజామాబాద్
దేవి - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఏషియన్ ప్రియా 70 - కామారెడ్డి
ఏషియన్ ప్రియా 35 - కామారెడ్డి
ఏషియన్ దర్శన్ - కామారెడ్డి
పి.శాంతి ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
పరమేశ్వరి - బిచ్‌కుంద
సుదర్శన్ ఎ/సి - భీమ్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
ఎవిడి సినిమా - మహబూబ్‌నగర్
ఏషియన్ శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
పార్థసారథి - కల్వకుర్తి
అశోక ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
పరమేశ్వర - షాద్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
శ్రీరమణ - నాగర్‌కర్నూల్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
భవాని ఎ/సి - కొత్తకోట
శ్రీమాధవ్ ఎ/సి - ఐజ
శివసాయి ఎ/సి - ఐజ
సాయిరామ్ - అచ్చంపేట్
సత్యలక్ష్మి - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర 1 - ఆమన్‌గల్
వెంకటేశ్వర 2 - ఆమన్‌గల్
వినయాంబ - ముక్తిపాడు
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర